# డిమాండ్, సప్లై సిద్ధాంతం

1. ఓ వస్తువును కొనాలనే కోరికతోపాటు కొనే శక్తి, కొనాలన్న ఆసక్తి ఉన్నప్పుడు మాత్రమే ఏర్పడేది?
జ. డిమాండ్

2. ఇతర అంశాలు స్థిరంగా ఉండి వస్తువు ధర పెరిగితే డిమాండ్?
జ. తగ్గుతుంది.

3. ధర తగ్గితే డిమాండ్?
జ. పెరుగుతుంది

4. ఓ నిర్ణీత కాంలలో, నిర్ణీత ధర వద్ద కొనుగోలుకు సిద్ధంగా ఉన్న వస్తు పరిమాణాన్ని ఆ వస్తువుకు ఉన్న డిమాండ్ అని నిర్వచించింది?
జ. బెన్‌హామ్

5. వేసవిలో చల్లని పానీయాలకు డిమాండ్?
జ. పెరుగుతుంది

6. ఓ వస్తువు ధరకు, డిమాండ్‌కు ఉన్న సంబంధం?
జ. విలోమ సంబంధం

7. ఆర్థిక మాంద్య పరిస్థితిలో అన్ని వస్తువులకు డిమాండ్?
జ. తగ్గుతుంది?

8. ప్రజల అభిరుచులు, అలవాట్లలో మార్పుల వల్ల దేనిలో మార్పులు వస్తాయి?
జ. వస్తువు డిమాండ్

9. ఆదాయాలు తగ్గితే వస్తువుల డిమాండ్ ?
జ. తగ్గుతుంది

10. ప్రత్యామ్నాయ, పూరక వస్తువుల ధరల్లో వచ్చే మార్పుల వల్ల దేనిలో మార్పు వస్తుంది?
జ. వస్తువు డిమాండ్

11. జనాభా పెరుగుదల, తగ్గుదలను అనుసరించి కూడా దేనిలో మార్పు వస్తుంది?
జ. వస్తువు డిమాండ్

SAKSHI

12. ఓ వస్తువును వివిధ ధరల వద్ద కొనుగోలు చేసే వస్తువు పరిమాణాలను తెలియజేసే పట్టిక?
జ. డిమాండ్ పట్టిక

13. డిమాండ్ పట్టికను ఎన్ని రకాలుగా విభజించవచ్చు?
జ. రెండు రకాలు

14. డిమాండ్ పట్టికలోని రకాల్లో మొదటిది వైయుక్తిక డిమాండ్ పట్టిక రెండోది?
జ. మార్కెట్ డిమాండ్ పట్టిక

15. వినియోగ దారుడు ఓ వస్తువును వివిధ ధరల వద్ద ఎంత పరిమాణంలో కొనుగోలు చేస్తాడో తెలియజేసేది?
జ. వైయుక్తిక డిమాండ్

16. వైయుక్తిక డిమాండ్‌ను పట్టిక రూపంలో తెలియజేసేది?
జ. వైయుక్తిక డిమాండ్ పట్టిక

17. వివిధ వినియోగదారులు వస్తువు వివిధ ధరల వద్ద ఓ వస్తువును ఎంత పరిమాణంలో కొనుగోలు చేస్తారో తెలియజేసేది?
జ. మార్కెట్ డిమాండ్ పట్టిక

18. వస్తువు ధరకు, డిమాండ్‌కు ఉన్న సంబంధాన్ని తెలిపేది?
జ. డిమాండ్ సూత్రం

19. డిమాండ్ సూత్రం?
జ. $D_n = f(P_n)$

20. ఇతర అంశాలు స్థిరంగా ఉంటే, వస్తువు ధర పెరిగినప్పుడు డిమాండ్ తగ్గుతుంది. ధర తగ్గితే డిమాండ్ పెరుగుతుంది. అని నిర్వచించింది?
జ. మార్షల్

21. డిమాండ్ రేఖ ఏ వాలును కలిగి ఉంటుంది?
జ. ఎడమ నుంచి కుడికి కిందివైపునకు

22. ఎడమ నుంచి కుడికి కింది వైపునకు వాలిన డిమాండ్ రేఖ కలిగి ఉండే వాలు?
జ. రుణాత్మక వాలు

23. ధర రేఖకు మరో పేరు?
జ. బడ్జెట్ రేఖ

24. ఓ వినియోగదారుడు కొనుగోలు చేసే రెండు వస్తువుల ధరలు, ఆదాయాలు స్థిరంగా ఉండి ఏ సముదాయాల్లో రెండు వస్తువులను కొనుగోలు చేయగలుగుతాడో తెలియజేసేది?

జ. ధర రేఖ

25. ఓ వస్తువు డిమాండ్ పరిమాణానికి, దానిని నిర్ణయించే కారకాలకు మధ్య సంబంధాన్ని తెలిపేది?

జ. డిమాండ్ రేఖ

26. డిమాండ్ ఫలం సమీకరణం?

జ. $D_n = f(P_n, P_{n1}, \ldots P_{n-1}, Y, T)$

27. ధరల మార్పుల్లో వచ్చిన శాతాల నిష్పత్తే డిమాండ్ వ్యాకోచత్వంగా నిర్వచించింది?

జ. ప్రొఫెసర్ లిప్సే

28. వస్తువు డిమాండ్ పరిమాణంలో వచ్చిన అనుపాతపు మార్పు, వస్తువు ధరలో వచ్చిన అనుపాతపు మార్పునకు మధ్య నిష్పత్తి?

జ. డిమాండ్ వ్యాకోచత్వం

29. స్వతంత్ర చలాంకాలను అనుసరించి డిమాండ్ వ్యాకోచిత్వాన్ని ఎన్ని రకాలుగా విభజించొచ్చు?

జ. 3 రకాలు

30. డిమాండ్ ఏ చలాంకం?

జ. అస్వతంత్ర చలాంకం

31. ధర డిమాండ్, ఆదాయ డిమాండ్, జాత్యంతర డిమాండ్ వ్యాకోచత్వములు దేనిలో రకాలు?

జ. డిమాండ్ వ్యాకోచత్వం

## సప్లై సిద్ధాంతం

32. ఓ నిర్ణీత ధర వద్ద, ఒక నిర్ణీత కాలంలో మార్కెట్‌లో అమ్మకం దారుడు విక్రయించడానికి సిద్ధపడిన వస్తువు పరిమాణాన్ని ఏమంటారు?

జ. సప్లై

33. ముడి సరుకులను వినియోగించి పూర్తి తయారీ వస్తువులుగా మార్చే ప్రక్రియ?

జ. ఉత్పత్తి

34. ఉత్పత్తి ప్రక్రియలో ఎవరి కోర్కెలు తీర్చే వస్తువులు తయారు చేస్తారు?

జ. వినియోగదారుని

35. అర్థశాస్త్రంలో ఉత్పత్తి అంటే?

జ. ప్రయోజనాల సృష్టి

36. భౌతిక ఉత్పత్తి సాధనాలకు, భౌతిక ఉత్పత్తికి మధ్య సంబంధాన్ని ఏమని పిలుస్తారు?

జ. ఉత్పత్తి ఫలం

37. 'ఉత్పాదనల రేటుకు, ఉత్పత్తి రేటుకు మధ్య సంబంధాన్ని తెలియజేసేది ఉత్పత్తి ఫలం' అన్నది?

జ. ప్రొఫెసర్ స్టిగ్లర్

38. ఉత్పత్తి ఫలం సమీకరణం?

జ. Q = f(N, L, K, O)

39. Q = f(N, L, K,O) సమీకరణంలో N = భూమి, L = శ్రమ, K = మూలధనం అయితే O అంటే?

జ. వ్యవస్థాపన

40. వస్తువులను, సేవలను ఉత్పత్తి చేయడానికి అవసరమైన వాటిని ఏమంటారు?

జ. ఉత్పత్తి కారకాలు

41. ఉత్పత్తి కారకాలు ఎన్ని రకాలు?

జ. 4 రకాలు

42. భూమి, శ్రమ, మూలధనం, వ్యవస్థాపన ఏ కారకాలు?

జ. ఉత్పత్తి కారకాలు

43. ఉత్పత్తి ప్రక్రియలో సహాయపడే ప్రకృతి వనరులన్నింటిని దేనిగా పరిగణిస్తారు?

జ. భూమి

44. ఆదాయాన్ని సంపాదించడానికి ఉత్పత్తి ప్రక్రియలో శ్రామికులు అందించే భౌతిక, మానసిక పని?

జ. శ్రమ

45. ఉత్పత్తి ప్రక్రియ లేదా ఉత్పత్తి నిర్వహణ చూసే వ్యక్తిని ఏమంటారు?

జ. ఉద్యమదారుడు

46. ధర, సప్లై పరిమాణానికి మధ్య సంబంధాన్ని తెలిపే పట్టిక?

జ. సప్లై పట్టిక

47. ఓ అమ్మకం దారుడు వివిధ ధరల వద్ద ఏ విధంగా వస్తువును సప్లై చేస్తాడో తెలియజేసే పట్టిక?

జ. వైయుక్తిక సప్లై పట్టిక

48. ఓ నిర్ణీత కాలంలో వివిధ ధరల వద్ద మార్కెట్‌లోని అమ్మకందారులందరూ సప్లై చేసే వస్తు పరిమాణాన్ని ఏమంటారు?

జ. మార్కెట్ సప్లై

49. ఓ వస్తువు సప్లై దేనిపై ఆధారపడి ఉంటుంది?

జ. వస్తువు ధర

50. వస్తువుల ధర, డిమాండ్, ప్రత్యామ్నాయ, పూరక వస్తువుల ధరలు, సాంకేతిక పరిజ్ఞానం, సంస్థల లక్ష్యాలు, దేనిని నిర్ణయిస్తాయి?

జ. సప్లై

51. సప్లైలో మార్పులు దేనిని అనుసరించి వస్తాయి?

జ. వస్తువుకుండే డిమాండ్

52. సప్లై ఫలం సమీకరణం?

జ. Sx = f(Px, Py, R, T, G)

53. ఇతర పరిస్థితులు మారనంత వరకు ఓ వస్తువు ధర తగ్గితే సప్లై ఏమౌతుంది?

జ. తగ్గుతుంది.

54. ఇతర పరిస్థితులు మారనంత వరకు ఓ వస్తువు ధర తగ్గితే సప్లై తగ్గుతుంది. ధర పెరిగితే సప్లై పెరుగుతుంది. ఇది ఏ సూత్రం?

జ. సప్లై సూత్రం

55. ధరకు, సప్లైకి ఎటువంటి సంబంధం ఉంటుంది?

జ. అనులోమానుపాతం

56. సప్లై రేఖ ఎడమ నుంచి ఎటువైపు పైకి వాలి ఉంటుంది?

జ. కుడికి

57. సప్లై రేఖ ఏ వాలు కలిగి ఉంది?

జ. ధనాత్మక

58. వ్యయరేఖ ఏ ఆకారం కలిగి ఉంది?

జ. U

59. ఉత్పత్తి రేఖలైన సగటు, ఉపాంత వ్యయరేఖలు U ఆకారంలో ఉండటానికి కారణం?

జ. ఉత్పత్తి రేఖలకు, వ్యయ రేఖలకు సంబంధం ఉండడం

60. స్వల్పకాలంలో ఉత్పత్తి వ్యయాన్ని ఎన్ని రకాలుగా చెప్పొచ్చు?

జ. రెండు రకాలు

61. స్వల్ప కాలంలో ఉత్పత్తి వ్యయాలు?

జ. స్థిర, చర వ్యయాలు

62. ఉత్పత్తిలో వచ్చే మార్పుల వల్ల మారని వ్యయాలను ఏమంటారు?

జ. స్థిర వ్యయాలు

63. ఉత్పత్తితో పాటు మారే వ్యయాలను ఏమంటారు?

జ. చర వ్యయాలు

64. యంత్రాలు, యంత్ర పరికరాలు, కర్మాగార భవనాలు ఏ వ్యయాలకు ఉదాహరణగా చెప్పొచ్చు?

జ. స్థిరవ్యయం

65. ముడిపదార్థాలపై ఖర్చు, శ్రామికుల వేతనాలు, విద్యుచ్ఛక్తి వంటి వాటిపై ఖర్చు?

జ. చర వ్యయాలు

66. స్థిర, చర వ్యయాల మధ్య తేడా ఏ కాలంలో మాత్రమే ఉంటుంది?

జ. స్వల్పకాలం

67. ఉత్పత్తి కారకాలకు చెల్లించిన ద్రవ్యాన్ని ఏ వ్యయమంటారు?

జ. ద్రవ్య వ్యయం

68. కార్మికుల వేతనాలు, ముడి సరుకులు, రవాణా ఖర్చులు ఏ వ్యయాల కిందకు వస్తాయి?

జ. ద్రవ్య వ్యయాలు

69. ఉత్పత్తి చేయడానికి అయిన త్యాగాలు, ప్రయత్నాలను ఏమంటారు?

జ. నిజవ్యయం

70. శ్రమలో ఇమిడి ఉన్న బాధ, పొదుపు చేయుటకు వినియోగ వ్యయాలు తగ్గించుటలో ఉన్న త్యాగం, వ్యవస్థాపకుడు భరించే నష్టభయం ఏ వ్యయాల కిందకు వస్తాయి?

జ. నిజవ్యయాలు

71. స్వల్పకాలంలో స్థిర, చర వ్యయాలను కలుపగా వచ్చేది?

జ. మొత్తం వ్యయం

72. మొత్తం వ్యయం Tc = Fc + Vc సమీకరణంలో Vc అంటే?

జ. చర వ్యయం

73. మొత్తం వ్యయాన్ని మొత్తం వస్తురాశితో భాగిస్తే?

జ. సగటు వ్యయం

74. వస్తువు ఒక్క యూనిట్‌కి అయ్యే వ్యయాన్ని తెలియజేసేది?

జ. సగటు వ్యయం

75. సగటు వ్యయం అంటే?

జ. మొత్తం వ్యయం / వస్తురాశి

76. మొత్తం వ్యయంలో తేడాను, వస్తు పరిమాణంలో వచ్చే తేడాతో భాగిస్తే ఏ వ్యయం వస్తుంది?

జ. ఉపాంత వ్యయం

77. ఉపాంత వ్యయం దేని నుంచి లభిస్తుంది?

జ. మొత్తం వ్యయం

78. ఉపాంత వ్యయం=?

జ. మొత్తం వ్యయంలో మార్పు/వస్తు పరిమాణంలో మార్పు

79. అవకాశ వ్యయం ఓ?

జ. ఉత్పత్తి సాధనం

80. ఉత్పత్తి దారుడు మార్కెట్‌లో ఉత్పత్తిని అమ్మితే వచ్చే రాబడి?

జ. మొత్తం రాబడి

81. మొత్తం రాబడి =?

జ. ధర X ఉత్పత్తి పరిమాణం (TR = P x Q)

82. మొత్తం రాబడిని విక్రయించిన వస్తురాశితో భాగిస్తే?

జ. సగటు రాబడి

83. సగటు రాబడి=?

జ. మొత్తం రాబడి (TR)/ విక్రయించిన వస్తురాశి (Q)

84. ఓ అదనపు వస్తువు యూనిట్‌ని విక్రయించడం వల్ల వచ్చే అదనపు రాబడి?

జ. ఉపాంత రాబడి

85. ఉపాంత రాబడి=?

జ. $\frac{\Delta TR}{\Delta Q}$

## విలువ సిద్ధాంతం

86. వస్తు సేవల కొనుగోళ్లు, అమ్మకాలు జరిగే ఏ సందర్భాన్నైనా దేనిగా పేర్కొనవచ్చు?

జ. మార్కెట్

87. కొనుగోలుదారులు, అమ్మకదారులు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ వస్తుసేవల క్రయ విక్రయాల్లో సంప్రదింపులు చేసే వ్యవహారం జరిపే ఏ సందర్భాన్నైనా ఏమంటారు?

జ. మార్కెట్

88. డిమాండ్ పరిమాణాన్ని బట్టి మార్కెట్లను ఎన్ని రకాలుగా విభజించొచ్చు?

జ. మూడు

89. ఓ వస్తువు అమ్మకం, కొనుగోలు ఓ ప్రాంతానికి పరిమితమైతే ఆ వస్తువు మార్కెట్‌ను ఏమంటారు?

జ. స్థానిక మార్కెట్

90. జాతీయ మార్కెట్‌లోని వస్తువుకు ఉదాహరణ?

జ. గోధుమలు

91. ప్రపంచ వ్యాప్తంగా ఓ వస్తువుకు డిమాండ్, సప్లైలుంటే ఆ వస్తువుకు ఏ మార్కెట్ ఉందని అర్థం?

జ. అంతర్జాతీయ మార్కెట్

92. ఏ కాలంలో ఏర్పడే ధరను సహజ ధర లేదా సాధారణ ధర అంటారు?

జ. దీర్ఘకాలిక మార్కెట్

93. ఏ కాల వ్యవధిలో సప్లైని ఏ మాత్రం మార్చడానికి వీలుండదు?

జ. అతిస్వల్ప కాలిక మార్కెట్

94. అమ్మకందారులు, కొనుగోలు దారులు అనేక మంది ఏ మార్కెట్‌లో ఉంటారు?

జ. పరిపూర్ణ పోటీ మార్కెట్

95. పరిపూర్ణ పోటీ మార్కెట్‌లో ఎటువంటి వస్తువులు తయారవుతాయి?

జ. సజాతీయమైన వస్తువులు

96. మార్కెట్ అంతా ఓ వస్తువుకు ఒకే ధర ఉండే మార్కెట్?

జ. పరిపూర్ణ పోటీ మార్కెట్

97. వస్తు భేదాన్ని ఏ మార్కెట్‌లో సృష్టిస్తారు?

జ. అపరిపూర్ణ పోటీ మార్కెట్

98. సంపూర్ణ పోటీ మార్కెట్‌లో ధరను నిర్ణయించేది?

జ. మార్కెట్, సప్లై, డిమాండ్

99. మార్కెట్ విషయాలు పూర్తిగా అమ్మకందార్లకు, కొనుగోలుదార్లకు తెలిసే మార్కెట్?

జ. సంపూర్ణ పోటీ మార్కెట్

100. స్వేచ్ఛా ప్రవేశం, స్వేచ్ఛా నిష్క్రమణలకు అవకాశం ఉన్న మార్కెట్?

జ. సంపూర్ణ పోటీ మార్కెట్

101. సంపూర్ణ పోటీ మార్కెట్‌లో ఏ ఖర్చులు ఉండవు?

జ. రవాణా ఖర్చులు

102. వస్తువు ధర నిర్ణయంలో డిమాండ్, సప్లైల రెండింటికి ప్రాముఖ్యం ఉందని పేర్కొన్నవారు?

జ. మార్షల్

103. సంపూర్ణ పోటీ మార్కెట్‌లో డిమాండ్ పెరిగితే ధర?

జ. పెరుగుతుంది.

104. ఉత్పత్తిలో మార్పులు తీసుకుని రావడంలో పరిశ్రమ ఎదుర్కొనే వ్యయాల పరిస్థితిని బట్టి ధర నిర్ణయం జరిగేది ఏ కాలంలో?

జ. దీర్ఘకాలం

105. దీర్ఘకాలంలో ఉండే ధరను ఏమంటారు?

జ. సహజ ధర లేదా సాధారణ ధర

106. ఏ ధర వద్ద మొత్తం సప్లై, మొత్తం డిమాండ్ సమానమౌతాయో ఆ ధర?

జ. సమతౌల్య ధర

107. వస్తువు ధర దాని సప్లైపై ఆధారపడి ఉంటుందని అభిప్రాయపడింది?

జ. రికార్డో, ఆడమ్ స్మిత్, కారల్ మార్క్స్

108. జీవన్స్ అనే ఆర్థికవేత్త ప్రకారం వస్తువు సప్లై దేనిపై ఆధారపడి ఉంటుంది?

జ. డిమాండ్

109. పరిమితమైన సంఖ్యలో ఉత్పత్తిదార్లు, కొనుగోలుదార్లు, ఉండే మార్కెట్?

జ. అసంపూర్ణ పోటీ మార్కెట్

110. వస్తువుకు ఒకే అమ్మకం దారుడుండి, ఆ వస్తువుకు సన్నిహిత ప్రత్యామ్నాయాలు లేని మార్కెట్?

జ. ఏకస్వామ్య మార్కెట్

111. అసంపూర్ణ పోటీ వర్గీకరణలో ఏక స్వామ్యాన్ని ఏమంటారు?

జ. గుత్తాధిపత్యం

112. ఏక స్వామ్య మార్కెట్‌లో దేని విచక్షణకు అవకాశం ఉంటుంది?

జ. ధర

113. పరిమిత స్వామ్యంలో ఉత్పత్తి దారులు ఎలా ఉంటారు?

జ. పరిమితంగా

114. పరిమిత స్వామ్యం మార్కెట్‌లో వేటిమధ్య తేడా ఉంటుంది?

జ. వస్తువులు

115. ద్విదాధిపత్యం మార్కెట్‌లో ఉత్పత్తి దారులెందరు?

జ. ఇద్దరు

116. ద్విదాధిపత్యం మార్కెట్‌లో పోటీ ఎలా ఉంటుంది?

జ. అధికంగా

117. ఏకస్వామ్యం మార్కెట్టుకు ఉదాహరణలు?

జ. రైల్వేలు, విద్యుచ్ఛక్తి

118. సహజ ఏకస్వామ్యాలకు ఉదాహరణ?

జ. ఖనిజాలు, ఖనిజపు నూనెలు

119. కొత్త సంస్థలు మార్కెట్‌లో ప్రవేశించడానికి ఆటంకాలు ఉండేది ఎక్కడ?

జ. పరిమిత స్వామ్యం

120. వస్తు భిన్నత్వం, అమ్మకపు వ్యయాలు, ధరేతర పోటీ అనేది ఏ పోటీ మార్కెట్లో కనిపిస్తాయి?

జ. ఏకస్వామ్య పోటీ

SAKSHI